మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :244 ఎడిటర్: గౌడిశాల సోమయ్య ఆదివారం 02-02-2025 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

### దేశాభివృద్ధి ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి..

## ఈ బడ్జెట్ ప్రజలది: ప్రధాని మోదీ



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. వికసిత్ భారత్‌కు ఈ బడ్జెట్ అంకితమని చెప్పారు. ఉపాధికి ఎన్నో అవకాశాలు బడ్జెట్ కల్పిస్తోందన్న ప్రధాని.. దేశ యువత ఆకాంక్షలకు ఈ బడ్జెట్ ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు. ఈ బడ్జెట్ భారతదేశానికి బలమైన పునాది వేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ బడ్జెట్‌లో సంస్కరణలు తీసుకొస్తామన్నారు. ప్రతి భారతీయుడి కలలను సాకారం చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ నుంచి పెట్టుబడులు వస్తాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలందరిది. ఇది జనతా జనార్దన్ బడ్జెట్. ఇందుకు నిర్మలా సీతారామన్‌కు, ఆమె బృందాన్ని ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. దేశం అభివృద్ధి, వారసత్వం మీద నడుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అన్ని వైపుల నుంచి ఉపాధిని కల్పించే బడ్జెట్ ఇదన్న ప్రధాని, ఈ బడ్జెట్‌లో టూరిజం ఉపాధి కల్పిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్‌లో రూ. 12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపు చేశామని ప్రధాని మోదీ అన్నారు. ఈ బడ్జెట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని రూ. 5 లక్షలకు పెంచామన్నారు. బడ్జెట్‌లో రైతుల కోసం అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ బడ్జెట్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందన్న ప్రధాని.. ఇది పౌరుల జేబులు నింపే బడ్జెట్ అని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్‌తో స్వావలంబన భారత్‌కు ఊపు వస్తుంది. బడ్జెట్‌లో మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిందని, ఈ బడ్జెట్‌లో స్టార్టప్‌లకు కొత్త క్రెడిట్‌ను ప్రకటించామని ప్రధాని మోదీ తెలిపారు.

### వికసిత్ భారత్ 2047 విజన్ కల

## సాకారానికి ముందడుగు పడింది: కిషన్ రెడ్డి



కేంద్ర బడ్జెట్ 2025-26లో ప్రగతిశీల మరియు దూరదృష్టితో కూడిన ప్రకటనల కోసం గౌరవనీయులైన ఆర్థిక మంత్రికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మైనింగ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఆరు డొమైన్‌లలో పరివర్తనాత్మక సంస్కరణలను ప్రారంభించడం ఈ బడ్జెట్ లక్ష్యం అని గౌరవనీయ ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఉద్ఘాటించారు.రాబోయే ఐదేళ్లలో మన ప్రపంచ పోటీతత్వాన్ని బలోపేతం చేస్తూ ఇంధన పరివర్తన, స్థిరమైన అభివృద్ధి వైపు భారత్ అడుగులు వేస్తుందనడానికి ఈ బడ్జెట్ సూచిస్తుందన్నారు. మైనింగ్ రంగంలో సంస్కరణలు, ముఖ్యంగా కీలకమైన ఖనిజాలకు సంబంధించి, ఆత్మనిర్భర్, భవిష్యత్తు-సన్నద్ధమైన భారత్‌ను నిర్మించడంలో ఈ బడ్జెట్ దోహదపడుతోంది. విక్షిత్ భారత్ 2047 దార్శనికతను సాకారం చేయడంలో ఒక ప్రధాన అడుగు పడిందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బొగ్గు గనుల రంగంలో సంస్కరణల శ్రేణి స్వదేశంలో ఉత్పత్తి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. అదే సమయంలో ప్రపంచ ఖనిజాల మార్కెట్‌లో భారతదేశాన్ని కీలక ప్లేయర్‌గా మారనుంది. సంస్కరణలు నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రారంభానికి అనుకూలమైన సమయంలో వస్తాయి. ఇందుకు కేంద్ర బడ్జెట్ భారీ ప్రోత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఇంధన భద్రత, ఇంధన పరివర్తన లక్ష్యాల మధ్య సమతుల్యతను సాధించడంపై దృష్టి కేంద్రం దృష్టి సారించినట్లు కేమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

### సీఎం రేవంత్‌కు కేటీఆర్

## సవాల్



హైదరాబాద్, ఫిబ్రవరి 01: తమ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ సీఎం రేవంత్ ఏం పీకలేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్.. ఒక్కటి గుర్తు పెట్టుకో... కేసీఆర్ పేరును నువ్వు కాదు కదా కాంగ్రెస్ తాత జేజెమ్మలు దిగివచ్చినా మరిపించలేరన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ పేరు చిరస్థాయిగా ఉంటుందని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ.. రాసి పెట్టుకోండి రేవంత్‌ను ఓడ గొట్టేది పట్నం నరేందర్ రెడ్డి మాత్రమేనని ఆయన జోస్యం చెప్పారు. అంబేద్కర్ నేర్పించిన బోధించు.. సమీకరించు.. పోరాడు అనే గొప్ప సూత్రాన్ని కేసీఆర్ ఒంట పట్టించుకున్నారని గుర్తు చేశారు. అలా ప్రజలను సమీకరించి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించి... అహింసా విధానంలో బీఆర్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించారని వివరించారు. అయితే మన దేశంలో అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు పరిమిత చేసే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఆయన దార్శనికతను హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ తదితర విశ్వవిద్యాలయాలు గుర్తించాయని చెప్పారు.

## క్యాన్సర్ బాధితులకు బడ్జెట్ భరోసా.



ఇది ప్రజల బడ్జెట్. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తరవాత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలివి. నిజంగానే..సామాన్యులను దృష్టిలో పెట్టుకుని ఊరటనిచ్చే నిర్ణయాలు ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అందుబాటు ధరలో లేని వాటిని.. మధ్య తరగతి వాళ్లకి అందేలా కీలక ప్రకటనలు చేశారు.ముఖ్యంగా చెప్పుకోవాల్సింది లైఫ్ సేవింగ్ డ్రగ్స్ ధరల గురించే. క్యాన్సర్ మహమ్మారి ఎంత మంది ప్రాణాలు తీస్తోందో ఎన్నో రిపోర్ట్‌లు చెబుతున్నాయి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు భారత్ గట్టిగానే ప్రయత్నిస్తోంది. ఇప్పటికే సర్వికల్ క్యాన్సర్‌ని అరికట్టేందుకు కృషి చేస్తోంది. అయితే.. క్యాన్సర్ వచ్చిందంటే..ట్రీట్‌మెంట్ ఓ 2లో

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు

## తీరని అన్యాయం



హైదరాబాద్: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని చెప్పారు. కేంద్ర జీడీపీలో రాష్ట్రం వాటా 5 శాతంగా ఉన్నా ఆ మేరకు నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ. 26 2లో

## రైతులారా....

### ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



హైదరాబాద్, ఫిబ్రవరి 1: దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ. 80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు.


## దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా..

## బడ్జెట్‌పై హరీష్ విమర్శలు



హైదరాబాద్, ఫిబ్రవరి 1: కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంపదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని తెలిపారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరమని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

## కాంగ్రెస్ నేతలు పరువు తీసుకున్నారు.



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభినందనీయమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని 50 ఏళ్ల పాటు పరిపాలిందని చెప్పారు. బడ్జెట్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు అవగాహన లేకుండా మాట్లాడి వారి పరువు తీసుకున్నారని విమర్శించారు. శనివారం నాడు ఢిల్లీ వేదికగా ఎంపీ ఈటల 2లో

## ప్రశంసల కోసం తాపత్రయం, ప్రజా వంచన బడ్జెట్



న్యూఢిల్లీ: కేంద్ర బడ్జెట్ 2025 పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. యావద్దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యలతో పోరాడుతుంటే కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో ప్రభుత్వం బిజీగా ఉందని అన్నారు. ప్రజలను మోసగించేలా బడ్జెట్ ఉందని వ్యాఖ్యానించారు. అనేక పాపాలు చేసిన తర్వాత భక్తిమార్గంలో నడవాలనుకుంటున్నట్టుగా ప్రభుత్వ బడ్జెట్ తీరు ఉందన్నారు. నరేంద్ర మోదీ గత పదేళ్ల పాలనలో మధ్యతరగతి ప్రజానీకం నుంచి రూ. 54.18 లక్షల కోట్లు ఆదాయం పన్ను రూపంలో వసూలు చేసిందని, 2లో

# క్యాన్సర్ బాధితులకు బడ్జెట్ భరోసా.

నరకం. పైగా చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం ఇది. సామాన్యులకు ఇలాంటి జబ్బులు వస్తే వైద్య ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి. క్యాన్సర్‌కి సంబంధించిన మందుల ధరలూ భారీగానే ఉంటాయి. మొత్తంగా%ౌ%ఈ జబ్బు ప్రజల్ని శారీరకంగానే కాకుండా.. ఆర్థికంగానూ దెబ్బ తీస్తోంది. అందుకే..కేంద్రం ఈ సమస్యపై దృష్టి సారించింది. క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గిస్తే ఆ మేరకు వాటి ధరలు తగ్గుతాయి. ఫలితంగా అవి సామాన్యులకు అందుబాటులోకి వచ్చేస్తాయి. అంతే కాదు. క్యాన్సర్ బాధితుల కోసం మరో కీలక ప్రకటన కూడా చేసింది కేంద్ర ప్రభుత్వం. దేశవ్యాప్తంగా ప్రత్యేకంగా 200 క్యాన్సర్ డే కేర్ సెంటర్స్‌ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. పైగా వీటిని జిల్లా హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అంటే..జిల్లా స్థాయిలో సేవలు అందిస్తే చాలా మందికి హెల్ప్ అవుతుందన్నది కేంద్రం ఆలోచన. వీటి ద్వారా బాధితులకు పెద్ద ఎత్తున భరోసా ఇవ్వడంతో పాటు చికిత్స అందించేందుకు ప్రణాళికలు రచించింది.కేవలం క్యాన్సర్ ఔషధాలపైనే కాదు%ౌ%మొత్తంగా 36 లైఫ్ సేవింగ్ డ్రగ్స్, మెడిసిన్స్‌ని బేసిక్ కస్టమ్స్ డ్యూటీ జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. మరో 6 లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌పై 5% మేర కస్టమ్స్ డ్యూటీ విధించనుంది. %×జవీ=% లెక్కల ప్రకారం%ౌ%దేశవ్యాప్తంగా సుమారు 7 కోట్ల మంది అరుదైన వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. వీటి నుంచి ఉపశమనం లభించాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పనిసరి అని భావిస్తోంది కేంద్రం. ఇప్పటికే క్యాన్సర్‌కి సంబంధించిన మూడ రకాల ట్రీట్‌మెంట్‌పై కస్టమ్స్ డ్యూటీని మినహాయించింది. ఇప్పుడు వీటి మందులపైనా పన్నులు తగ్గించి ఊరటనిచ్చింది.

# కాంగ్రెస్ నేతలు పరువు తీసుకున్నారు.

రాజేందర్ మీడియాతో మాట్లాడారు. దేశం మొత్తానికి బడ్జెట్ పెడతారని.., ఒక రాష్టం కోసం బడ్జెట్ పెట్టరని చెప్పారు. ఈ బడ్జెట్ దేశానికి ఒక మార్గాన్ని ఇచ్చిందని అన్నారు. దాని అనుగుణంగా ఇప్పుడు బడ్జెట్ ఉందని తెలిపారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునప్రారంభించింది ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని గుర్తుచేశారు. రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉ ండేదని చెప్పారు. పప్పు దినుసులను అందించాలని ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని అన్నారు. కల్తీ లేని నూనెను ప్రజలకు అందించాలని కేంద్రం ఆలోచన చేసిందని చెప్పారు. మహిళలకు ఆర్థిక శక్తి ఇచ్చే విధంగా రుణాలు ఇస్తుందన్నారు. ఈ దేశంలో కరెంట్ లేకపోతే జీవితం లేదని చెప్పుకొచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది గ్రీన్ ఎనర్జీ అంశంపై మాట్లాడుతున్నారని అన్నారు. దేశాన్ని గ్రీన్ ఎనర్జీ సోలార్, విండ్ ఎనర్జీ దిశగా తీసుకెళ్లాలని కేంద్రం అడుగులు వేస్తుందని తెలిపారు. తెలంగాణలో బొగ్గు విద్యుత్ ఉన్న ప్రాంతాలు అన్ని బొందల గడ్డలుగా మారాయని విమర్శించారు. కొన్ని మందులపై ట్యాక్స్ లేకుండా కేంద్రం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అన్నివర్గాల ప్రజల బాధలను అర్థం చేసుకొని బడ్జెట్ ప్రవేశ పెట్టారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# పశంసల కోసం తాపత్రయం, ప్రజా వంచన బడ్జెట్

ఇప్పుడు రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు ప్రకటించి ఏడాదికి రూ.80,000 ఆదా అవుతుందని ఆర్థిక మంత్రి చెబుతున్నారని అన్నారు. యావత్ ప్రజానీకం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో సతమతమవుతుంటే మోదీ ప్రభుత్వం తప్పుడు ప్రశంసల కోసం పాకులాడుతోందని విమర్శించారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు తీరని అన్యాయం

వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని గుర్తుచేశారు. గతంలో కంటే 12 శాతం పెరిగినా రాష్ట్రంపై చిన్నచూపు చూడటానికి రాజకీయ కారణాలే కారణమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా కూడా రాష్ట్ర ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కలు పలుమార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సహా కేంద్ర మంత్రులను కలిసి రూ.1.63 వేల కోట్ల సహాయం కోసం అడిగారని తెలిపారు. మెట్రో-2 ప్రాజెక్టు 76.4 కిలోమీటర్ల విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17.212 కోట్లు కేటాయించాలని కోరగా రూపాయి కూడా ఇవ్వలేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు.

ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ నది హైదరాబాద్‌లో 55 కి. మీ ప్రవహిస్తోందని చెప్పారు. మురుగు కూపంగా మారిన ఈ నది పునరుజ్జీవం కోసం రూ.4 వేల కోట్లు అడిగితే కేంద్రం నిరాశ పరిచిందని మండిపడ్డారు. బీజేపీ దృష్టిలో మాత్రం దేశమంటే ఎన్నికలు జరుగబోయే రాష్ట్రాలు మాత్రమే అని చెప్పారు. సమాఖ్య స్ఫూర్తిని విస్మరిస్తూ.. ప్రతి బడ్జెట్‌లోనూ ఇదే ధోరణిని అవలంభిస్తున్నారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు.

ఈసారి బీహార్‌పై వరాల జల్లు కురిపించారన్నారు. పెద్దన్నలా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన నైతిక బాధ్యతను విస్మరించి.. కొన్ని రాష్ట్రాలపైనే ప్రేమను చూపిస్తురని విమర్శించారు. తలసరి ఆదాయం, వృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణకు మొండిచేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్రానికి ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్‌ను కేటాయించాలని కోరినా పట్టించుకోలేదని చెప్పారు. కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరినా రూపాయి ఇవ్వలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరినా విస్మరించారని చెప్పారు. పునర్విభజన చట్టంలో హామీ ఇచ్చిన ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఊసే లేదని అన్నారు. తెలంగాణలో రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుదని చెప్పారు. గిరిజన యూనివర్సిటీకి మద్దతు ఇవ్వలేదని మండిపడ్డారు. గోదావరి-మూసీ అనుసంధానం ప్రస్తావనే లేదన్నారు. పథకం అమల్లో వెసులు ఇవ్వాలని కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు లక్ష డప్పులు, వేల గొంతులు పోస్టరు ఆవిష్కరణ

## 7న చలో హైదరాబాద్ లక్షడప్పులు, వేయి గొంతుకలు
## ఎల్బీ స్టేడియం నుంచి పెద్ద అంబేడ్కర్ విగ్రహం వరకు ప్రదర్శన, ర్యాలీ, సభ
## ఎమ్మార్పీ ఎస్‌మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ పిలుపు

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లి మండల కేంద్రంలో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు, వేల గొంతుకలు ప్రదర్శన పోస్టరును ఆవిష్కరించారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30ఏండ్లుగా నిస్వార్థంగా సామజిక న్యాయం కోసం మాదిగ మరియు ఉపకులాల హక్కుల కోసం వర్గీకరణ ఏ లక్ష్యంగా ఉ ద్యమించారని అన్నారు ఇప్పుడు మంద కృష్ణ మాదిగ అన్న నాయకత్వంలో చలో హైదరాబాద్ పేరుతో ఎల్బీస్టేడియం నుంచి పెద్ద అంబే ద్కర్ విగ్రహం వరకు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన, ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చిం దని అన్నారు. ప్రభుత్వ పాలసీలను త్వరగా అమలు చేయాలని సీఎంకు గుర్తు చేస్తున్నామని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే పలు రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, అక్కడ లేని అడ్డంకులు ఇక్కడ ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తో వర్గీకరణ అమలు చేయించడం కోసం జరుగుతున్నా చారిత్రాత్మక సాంస్కృతిక పోరాటం లో జిల్లా నుండి పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు డప్పులతో రావాలని అన్నారు



ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడిపల్లి మండల అధ్యక్షుడు బండారి సాయి మాదిగ , బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మైసగాళ్ళ శివ , చిన్నింగాళ్ళ శ్రీకాంత్ , నవీన్ వీరమల్లు , యాసరం వెంకటేష్ , ఎర్రమైసిగారి రాజు ,రోహిత్ , అజయ్ , శివ తదితరులు పాల్గొన్నారు

# దొంతిరి హరిశంకర్ రెడ్డి గారికి ఘన సన్మానం....

## ఐదు సంవత్సరాలు పూర్తి ఐన సందర్భంగా సన్మానించిన సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ సభ్యులు....



**మేడిపల్లి) నమస్తే హైదరాబాద్ ):**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ అధ్యక్షులు మధు,కార్యదర్శి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ, డివిజన్ అభివృద్ధి కి కృషి చేసి 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ప్రజ్వల హాస్పిటల్ ఎం డి విక్టర్ ఇమ్మానియేల్ ,డివిజన్లోని సాయి హిల్స్,శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీ ల అధ్యక్షాకార్యదర్శులు, కాలనీ ల వాసులు, పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

## జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుందరెడ్డి



**నాగారం,నమస్తే హైదరాబాద్: (జనవరి )**
సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుందరెడ్డి అన్నారు. సమాచార హక్కు వికాస సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి అధ్యక్షతన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఉమ్మడి రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక సీఎండీ డాక్టర్ కాచం సత్యనారాయణ, డాక్టర్ యార్ర మాద కృష్ణారెడ్డి కలిసి అవిష్కరించారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ అవినీతి నిర్మలన కొరకు సమాచార హక్కు చట్టంను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్న వికాస సమితి కృషి అభినందనీయమని అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేధావులు విద్యావంతులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలోని పాలకులు సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరించారని ఆ తీరు సరైంది కాదని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారదర్శకత పాలన కొరకు, అవినీతి రహిత అధికారులను నియమించడం ద్వారా రేవంత్ రెడ్డి నిర్ణయాలు అభినందనీయమని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని, ప్రజా పాలన నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం సమాచార కమిషనర్లను పారదర్శకంగా నియమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీ3న్యూస్ చానల్, విశ్వంభర సీఎండీ డాక్టర్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పథకాలు అర్హులు పొందాలని, ప్రజా సంక్షేమ పథకాలు సద్వినియోగం అయ్యేలా సమాచార కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో చూడాలని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎట్క హేమలత, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడుమూరి దయాకర్ రావు, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుంద రెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల సురేందర్ రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు దండా వెంకట్ రెడ్డి, సూర్యాపేట జిల్లా గౌరవాధ్యక్షులు తంగెళ్ల లక్ష్మీకాంత్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బంగారు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



5 డిసెంబర్ 1999న కర్ణాటకలోని మంగళూరులో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ నేహా శెట్టి. పెరిగింది మాత్రం బెంగుళూరులోనే. ఆమె తల్లి దంతవైద్యురాలు, ఆమె తండ్రి వ్యాపారవేత్త మరియు ఆమెకు ఒక చెల్లెలు కూడా ఉంది. ఆకాష్ పూరి హీరోగా కనిపించిన 'మెహబూబా' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన నేహా శెట్టి.. ఆ తర్వాత సందీప్ కిషన్ సరసన 'గల్లీ బాయ్'తో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. కానీ ఈ రెండు చిత్రాలు కూడా బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. అయితేనేం సరిగ్గా ఐదేళ్ల తర్వాత డీజే టిల్లుతో సూపర్ హిట్ కొట్టింది. రాధిక పాత్రలో నేహా శెట్టి ప్రేక్షకులకు తెగ నచ్చేసింది. ఈ పాత్ర ఆమెకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను తెచ్చిపెట్టింది. డీజే టిల్లు బ్లాక్‌బస్టర్‌తో నేహా శెట్టికి వరుసగా అవకాశాలు వచ్చాయి. 2023లో కామెడీ డ్రామా చిత్రం 'బెదురులంక 2012'లో కార్తికేయకి జోడిగా నటించి మరో హిట్ దక్కించుకుంది ఈ ముద్దుగుమ్మ. అదే ఏడాది కిరణ్ అబ్బవరంకి జోడిగా 'రూల్స్ రంజన్' సినిమాలో కథానాయకిగా నటించింది. ఈ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోలేదు. 2024లో వచ్చిన సిద్దు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన టిల్లు స్క్వేర్?లో మరోసారి రాధికగా అదితి పాత్రలో ఆకట్టుకుంది. తర్వాత విశ్వక్?సేన్ సరసన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో హీరోయిన్?గా నటించింది. ఈ మూవీ ఆకట్టుకోలేకపోయింది.





సచిన్ టెండుల్కర్‌కి బీసీసీఐ వార్షిక అవార్డుల వేడుకలో (ఫిబ్రవరి 1న) కర్నల్ %జఖ% నాయకుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ అందనుంది. పురుషుల విభాగంలో ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్‌గా జస్ప్రీత్ బుమ్రా, మహిళల విభాగంలో స్మృతి మంధాన పాలీ ఉమ్రిగర్ అవార్డు గెలుచుకున్నారు.

1994లో ప్రారంభమైన ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఇప్పటివరకు 30 మంది క్రికెటర్లకు అందజేశారు. టెండుల్కర్ 31వ విజేతగా నిలిచారు. 1989లో 16 ఏళ్ల వయసులో పాకిస్తాన్‌తో జరిగిన టెస్టుతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన టెండుల్కర్ 24 సంవత్సరాల పాటు భారత జట్టుకు సేవలందించారు. 200 టెస్టులు, 463 వన్డేలు ఆడిన ఏకైక ఆటగాడిగా నిలిచిన ఆయన టెస్టుల్లో 15,921 పరుగులు, వన్డేల్లో 18,426 పరుగులు చేశారు. భారత్ తరపున ఒకే ఒక్క టీ20 మ్యాచ్ 2006లో దక్షిణాఫ్రికాతో ఆడారు.

బుమ్రా, మంధాన విజయాలు

ఈ ఏడాది ప్రారంభంలో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్న బుమ్రా, 2023-24 కాలంలో భారత జట్టుకు కీలక బౌలర్‌గా నిలిచారు. ముఖ్యంగా, టీ20 వరల్డ్ కప్‌లో 8 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి 4.17 ఎకానమీతో అదరగొట్టారు. అలాగే, ఇంగ్లాండ్‌పై టెస్టు సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించారు. మహిళల విభాగంలో ఉత్తమ క్రికెటర్‌గా ఎంపికైన స్మృతి మంధాన, ఐసీసీ ఉమెన్స్ వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ (2024)గా కూడా ఎంపికయ్యారు. దక్షిణాఫ్రికా జట్టుపై టెస్టులో 149 పరుగులు, వరుసగా మూడు వన్డేల్లో 117, 136, 90 పరుగులు సాధించి భారత్‌కు విజయాలు అందించారు.

అశ్విన్‌కు ప్రత్యేక గౌరవం

2024 డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన %=% అశ్విన్‌కు బీసీసీఐ ప్రత్యేక పురస్కారం అందించనుంది. 2011లో టెస్టు అరంగేట్రం చేసిన అశ్విన్, భారత్ తరపున రెండో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచారు. స్వదేశంలో 12 ఏళ్లుగా టెస్టు క్రికెట్‌లో భారత జట్టు ఆధిపత్యాన్ని కొనసాగించడంలో ప్రధాన భూమిక పోషించారు.

ఉత్తమ అంతర్జాతీయ అరంగేట్ర పురస్కారం

పురుషుల విభాగంలో, ఇంగ్లాండ్‌తో రాజ్‌కోట్ టెస్టులో తన తొలిసారి బ్యాటింగ్‌లో వేగంగా అర్ధసెంచరీ చేసిన సర్ఫరాజ్ ఖాన్ ఉత్తమ అంతర్జాతీయ అరంగేట్ర అవార్డును గెలుచుకున్నారు.

మహిళల విభాగంలో, దక్షిణాఫ్రికాపై తన తొలి మ్యాచ్‌లోనే 4/21 వికెట్లు తీసి భారత జట్టును విజయానికి నడిపించిన ఆశా సోభనా ఈ అవార్డును అందుకున్నారు. అలాగే, వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన ఆఫ్ స్పిన్నర్ దీప్తి శర్మ ప్రత్యేక పురస్కారం అందుకోనున్నారు.

స్థానిక క్రికెట్‌లో టానుష్ కోటియన్‌కి అవార్డు

ముంబయి ఆల్‌రౌండర్ టానుష్ కోటియన్, రంజీ ట్రోఫీ 2023-24లో 502 పరుగులు చేసి, 29 వికెట్లు తీసి ముంబయికి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. అతడికి ఉత్తమ ప్రదర్శన బీసీసీఐ డొమెస్టిక్ ట్రోఫీ అవార్డును అందజేస్తారు.

# వామ్మో.. గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్.. ప్రాణాలు తీస్తున్నది మనం తినే నూనెనట..!

నేటి బిజీ లైఫ్‌లో జీవనశైలిలో మార్పులు, ఆహారపు అలవాట్ల వల్ల చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారు. ఇందులో యువకులు కూడా ఉన్నారు. అనారోగ్యకరమైన ఆహారం, పేలవమైన దినచర్య కారణంగా భారతదేశంలో ఈ సమస్య వేగంగా పెరుగుతోంది. ఇటీవల, ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఫిట్ ఇండియా ఉద్యమం గురించి వివరించారు.. ప్రజలు సాధ్యమైనంత తక్కువ నూనెను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మన దేశంలో ఊబకాయం సమస్య వేగంగా పెరుగుతోందని అన్నారు. దేశంలోని ప్రతి వయస్సు వారు, యువత దీని వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. స్థూలకాయం కారణంగా గుండె జబ్బులు, మధుమేహం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతోంది. అందుకే.. ప్రజలు వ్యాయామం, ఆహారంపై దృష్టిపెట్టాలని.. దాని అవశ్యకతను నొక్కి చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. వాస్తవానికి మనం తీసుకునే ఆహారంలో నూనెను ప్రతిరోజూ 10 శాతం తగ్గిస్తే అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. ఈ చిన్న చిన్న చర్యలు తీసుకోవడం ద్వారా మన శరీరాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. ఆరోగ్యంగా ఉండవచ్చు.. ఆరోగ్యకరమైన శరీరం మాత్రమే ఆరోగ్యకరమైన మనస్సు.. ఆరోగ్యకరమైన దేశాన్ని సృష్టించగలదు. ప్రధాని విజ్ఞప్తి తర్వాత, ఆహారంలో అదనపు నూనెను ఉపయోగించడం వల్ల వచ్చే వ్యాధుల గురించి చర్చ ప్రారంభమైంది. ఆహారంలో అధిక నూనె వల్ల ఎలాంటి వ్యాధులు వస్తున్నాయో తెలుసుకుందాం..

ట్రెండ్ అనుకుంటారు.. కానీ.. ప్రాణాల మీదకు వస్తుంది..

ప్రస్తుత కాలంలో చాలా ఇళ్లలో ఎక్కువ నూనె, మసాలాలు ఉపయోగించడం ట్రెండ్‌గా మారింది.. ప్రతి ఇంట్లో నెల నెలా 5 నుంచి 6 లీటర్ల నూనె వినియోగం.. అంతేకాకుండా కూరల్లో ఎక్కువ మసాలాలు కూడా ఉపయోగిస్తారు.. నూనెలు, మసాలాలు ఎక్కువగా తినడం అంటే అత్యున్నత ప్రమాణం అని ప్రజలు భావిస్తారు.. కానీ ఈ నూనెలు, మసాలాల కారణంగా నేడు వారు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని వారికి తెలియదు. ఇందులో గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం, ఊబకాయం, కొవ్వు కాలేయం వంటి వ్యాధులు ఉన్నాయి.

# ఈవీ మార్కెట్‌కు ఎలక్ట్రిక్ కిక్.. 320 కిలోమీటర్ల మైలేజ్‌తో ఓలా సూపర్ స్కూటర్లు

ఓలా ఎలక్ట్రిక్ తన కొత్త జెన్-3 ఎలక్ట్రిక్ స్కూటర్ శ్రేణిని శుక్రవారం ప్రారంభించింది. 2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో ఎంట్రీ లెవెల్ ఎస్1 ఎక్స్ స్కూటర్ రూ.79,999కు అందుబాటులో ఉంది. 5.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో టాప్-టైర్ ఎస్1 ప్రో రూ.1,69,999కు అందుబాటులో ఉంది. ఓలా తాజా ఈవీ ఆపరేటింగ్ సిస్టమ్, 'మూవ్ ఓఎస్-5' ఆధారంగా ఈ స్కూటర్లను రూపొందించారు. ఓలా జెన్-3 స్కూటర్లు మిడ్-డ్రైవ్ మోటార్, ఇంటిగ్రేటెడ్ మోటార్ కంట్రోల్ యూనిట్ ఆధారంగా పని చేస్తాయి. ముఖ్యంగా గత మోడల్స్‌లో వాటిన హబ్ మోటర్స్‌ను భర్తీ చేసేలా వీటిని జెన్-3 స్కూటర్స్‌లో వినియోగిస్తున్నారు. ముఖ్యంగా జెన్-3 స్కూటర్ మోటర్ డిజైన్ ఐదు రెట్లు ఎక్కువ సమర్థవంతమైనదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..